# నాల్గవ భాగము - A

## ప్రాథమిక విధులు

## [51A అధికరణ]

55

⇒ రాజ్యాంగం అమలునాటికి విధులను రాజ్యాంగంలో చేర్చలేదు.

⇒ 1976లో ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణద్వారా విధులను రాజ్యాంగంలో చేర్చారు.

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

⇒ 'విధి' అనగా 'బాధ్యత', 'కర్తవ్యం'.

⇒ ఇతర వ్యక్తుల పట్ల, సమూహం పట్ల, దేశం పట్ల, పౌరులు నెరవేర్చాల్సిన బాధ్యతలనే విధులుగా భావించవచ్చు.

⇒ "హక్కులు, విధులు ఒకే నాణేనికి గల ఇరుపక్కలు" — H.J. లాస్కీ

⇒ ప్రతీ పౌరుడు హక్కులను అనుభవించుటకు గల అర్హత విధులను సక్రమంగా నెరవేర్చడమేనని గాంధీజీ అభిప్రాయపడ్డారు.

⇒ సర్దార్ స్వరణ్‌సింగ్ కమిటీ సూచనలను అనుసరించి విధుల్ని రాజ్యాంగంలో చేర్చారు.

⇒ పూర్వపు సోవియట్ యూనియన్ (రష్యా) నుండి విధులను గ్రహించారు.

vyoma.net

⇒ H.R. గోఖలే (కేంద్ర న్యాయశాఖా మంత్రి) 1976 లో బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. "రాజ్యాంగ నిర్మాతలు విస్మరించిన రాజ్యాంగ కర్తవ్యాన్ని నెరవేర్చాలనే ఉద్దేశంతో ప్రాథమిక విధుల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడుతున్నాం" — H.R గోఖలే.

⇒ నోట్: 1976 లో విధులను రాజ్యాంగంలో పొందుపరిచినపుడు 10 మాత్రమే ఉండగా ప్రస్తుతం 11 విధులు కలవు.

⇒ 2002లో 86 వ రాజ్యాంగ సవరణ ద్వారా, 6-14 సం.ల బాలబాలికలందరికీ ప్రాథమిక విద్యను అందించుటకు కృషి చేయటం తల్లిదండ్రుల విధిగా పేర్కొన్నారు.

| విధులు : |
|---|
| • భారత |

⇒ స్వరణ్ సింగ్ కమిటీ చేసిన సూచనలలో విధుల్లో చేర్చని అంశాలు:

- సకాలంలో పన్నులు చెల్లించుట,
- విధులను పాటించని వారిపై చర్యలు గైకొనుట,
- విధులను పాటించని వారిపై తీసుకున్న చర్యలను న్యాయస్థానాల్లో సవాల్ చేయుటకుండుట.

⇒ 2002 లో రాజ్యాంగ పునః సమీక్ష కమీషన్ సకాలంలో పన్నులు చెల్లించుట, ప్రాథమిక విధుల పాటించుటకు చట్టాలు చేయడం రాజ్యాంగంలో చేర్చాలని సూచించింది.

⇒ 2003 లో S.C మాజీ ప్రధానమంత్రి మరియు NHRC మొదటి ఛైర్మన్‌గా పనిచేసిన రంగనాథ మిశ్రా విధుల్ని పాటించుటకోసం కేంద్రప్రభుత్వం చట్టాలు రూపొందించాలని ఆదేశిస్తూ S.C పిల్‌ను జారీచేయాలని వేసిన పిటిషన్‌ను కోర్టు అనుమతించినది.

* ప్రతి సంవత్సరం జనవరి 3 వ తేదీ ప్రాథమిక విధుల దినోత్సవం.

స్వాభావిక లక్షణాలు:

⇒ విధుల అమలుకు ప్రత్యేక యంత్రాంగం లేదు.
⇒ విధులను పాటించనిఎడల శిక్షించుటకు అవకాశం లేదు.
⇒ ప్రాథమిక విధులకు న్యాయసంరక్షణ లేదు.
⇒ విధుల అమలుకు వ్యక్తులు న్యాయస్థానాలను సంప్రదించరాదు.
⇒ విధులను పాటించేట్లు న్యాయస్థానాలు ఆదేశాలు జారీచేయరాదు.
⇒ విధులు సలహాపూర్వకమైనవి మాత్రమే.

* D.K. బారువా "విధులను వ్యక్తి నైతిక జీవనానికి మార్గదర్శకాలుగా తోడ్పడే సూత్రాలు" అన్నారు.

* జస్టిస్ K.P. ముఖర్జీ, "ప్రాథమిక విధులు కేవలం అలంకారపూర్వకమైనవి".

* D.D. బసు, "ప్రాథమిక విధుల పాటింపు అనేది వ్యక్తుల చిత్తశుద్ధిపైనే ఆధారపడి ఉంటుంది. ఆదేశక సూత్రాల అమలులో ప్రభుత్వాల చిత్తశుద్ధి వంటిదే వ్యక్తుల విధులపై ప్రజల చిత్తశుద్ధి ఉంటుంది".

vyoma.net

* వర్మ కమిటీ సూచనలు:

– 1999 లో కేంద్ర మానవ వనరుల శాఖ విధుల పాటింపుపై తగిన సూచనలు చేయుటం కోసం జస్టిస్ J.S. వర్మ కమిటీని నియమించినది.

- విధుల్ని ప్రతివారూ స్వచ్ఛందంగా పాటించాలంటే ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నతవిద్య వరకు విధులపై ప్రత్యేక పాఠ్యాంశాన్ని పాఠ్య చేర్చాలి.
- విధుల్ని పాటించుటకు ప్రత్యేక చట్టాలు అవసరం లేదు. క్రింది చట్టాలను సక్రమంగా అమలుచేయాల్సిన అవసరం ఉంది. అవి:
  - (a) జాతీయ గౌరవ చిహ్నాల గుర్తింపు చట్టం, 1951
  - (b) ప్రజాప్రాతినిధ్య చట్టాలు, 1950 & 1951
  - (c) అస్పృశ్యతా నివారణ చట్టం, 1955
  - (d) పౌరహక్కుల చట్టం, 1976
  - (e) జాతీయ చిహ్నాల గౌరవం, భంగాన్ని నిరోధించుటం, 1971
  - (f) వన్యమృగప్రాణుల సంరక్షణ చట్టం, 1972
  - (g) అటవీ సంరక్షణ చట్టం, 1980

(h) బాలకార్మిక నిషేధ చట్టం, 1986

** 2002 లో AIIMS [All India Institute of Medical Sciences] విద్యార్థి సంఘం Vs AIIMS యాజమాన్యం కేసులో S.C ప్రాథమిక విధుల 56 పాటింపుపై తీర్పునిస్తూ వాటిని విస్మరించుటకు అవకాశం లేదని సమగ్ర సామాజిక జీవనానికి అవసరమైన అంశాలుగా తీర్పునిచ్చింది.

CITY XEROX
1-10 237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226

# నాల్గవ భాగము

## నిర్దేశిక నియమాలు [36-51 అధికరణాలు]

⇒ DPSP — Directive Principles of State Policy (ఆదేశిక సూత్రాలు).

⇒ ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ రాజ్యాంగం నుండి గ్రహించారు.

⇒ అయితే ఐర్లాండ్ వీటిని స్పెయిన్ నుండి తీసుకున్నది.
ఆదేశిక సూత్రాలను పొందుపరిచిన మొదటి రాజ్యాంగం - స్పెయిన్

⇒ రాజ్యాంగ ప్రవేశికలోని సంక్షేమ భావన అన్వయింపు భావమే ఆదేశిక సూత్రాలు

⇒ ఆధునిక రాజ్యాలు శ్రేయోరాజ్యాలు మరియు సంక్షేమ రాజ్యాలు.

⇒ భారత రాజ్యాంగంలో సంక్షేమ స్వభావాన్ని తెలియజేసే ఆదేశిక సూత్రాలు శ్రేయోరాజ్య స్థాపనలో నిమగ్నమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కరదీపికలుగా పనిచేస్తాయని M.C. సెతల్వాడ్ అభిప్రాయపడ్డారు.

vyoma.net

⇒ కె.సి. వేర్ - "రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాల మేనిఫెస్టో"

⇒ డా॥ బి.ఆర్. అంబేద్కర్ - "మనదేశంలో ఆర్థిక ప్రజాస్వామ్యం స్థాపించుటకు ఉద్దేశించిన సూత్రాలు"

⇒ గ్రాన్‌విల్లే ఆస్టిన్ - "దేశంలో సామాజిక మార్పుకు సాంఘిక విప్లవాన్ని సాధించుటకు ఉద్దేశించిన సూత్రాలు"

⇒ అంబేద్కర్ ఈ నియమాల్ని భారత ప్రభుత్వ చట్టం, 1935 లో "Instrument of Instructions" తో పోల్చారు.

⇒ B.N. రావు సమర్పించిన ముసాయిదాలో "న్యాయసంరక్షణ లేని హక్కులుగా వర్ణించబడినవే ప్రస్తుతం మన రాజ్యాంగంలోని నిర్దేశిక నియమాలు".

⇒ ప్రొ. M.P. శర్మ నిర్దేశక నియమాలను 3 రకాలుగా వర్గీకరించాడు.

1. సామ్యవాద/శ్రేయోవాద నియమాలు;
2. గాంధేయ నియమాలు;
3. ఉదార మేధావపరమైన విషయాలు;